మౌలిక వసతుల కల్పనకు కృషి


అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో రూ 1.71 కోట్లతో 1వ డివిజన్‌లో క్రాంతి కాలనీలో డ్రైనేజీ పనులు, 23వ డివిజన్‌లోని మల్లయ్యనగర్‌లో రోడ్డు పనులకు, 3వ డివిజన్‌లో సీసీరోడ్డు నిర్మాణం, 4వ డివిజన్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్‌యాదవ్ మాట్లాడుతూ.. మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్‌కు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు వెల్లడించారు. నగర అభివృద్ధికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, కొత్త చందర్‌గౌడ్, బింగి జంగయ్యయాదవ్, బొమ్మక్ కల్యాణ్‌కుమార్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తి


భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

బోడుప్పల్ : ఇందిరానగర్ కాలనీలో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ.. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపి ప్రాణత్యాగం చేశారన్నారు. దండు రమేష్, సీహెచ్. మాధవి, మహాలక్ష్మి, కనకయ్య, కొమరయ్య, నాగరాజు ఉన్నారు.

కాప్రా: ఈసీఐఎల్‌లోని పార్టీ కార్యాలయం నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్, ఏఐవైఎఫ్ నేతలు సల్మాన్ బేగ్, సత్యప్రసాద్, గిరిబాబు, శేఖర్, సంధ్య, మెహర్, శ్రీనివాస్, పూజిత, ప్రీతమ్, భార్గవి, ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, పవన్, హారిక తదితరులు పాల్గొన్నారు

గౌతంనగర్: వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రషీద్, సత్యనారాయణ, సమీ, మహేష్, శాంసన్ పాల్గొన్నారు.


ఈసీఐఎల్‌లో సీపీఐ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు


గౌతంనగర్‌లో..

అభివృద్ధి పనుల పరిశీలన


సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: పీవీఎన్ కాలనీలో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణం చేస్తామని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. పీవీఎన్ కాలనీలో రూ.20 లక్షలతో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. కాలనీలో పర్యటించినప్పుడు మరికొన్ని వీధుల్లో రోడ్లు దెబ్బతిన్నాయని వర్షం వచ్చినప్పుడు ఇబ్బందిగా మారిందని ప్రజలు తెలిపారని, దెబ్బతిన్న రోడ్లను పూర్తి చేస్తామన్నారు. ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, కాలనీవాసులు సత్తిరెడ్డి, రవీందర్‌రెడ్డి, అప్పారావు, ప్రసాద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ


రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్

బోడుప్పల్: పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లను శానిటరీ ఇన్‌స్పెక్టర్ కమలాకర్ శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు రక్షణ కవచాలు, మిషనరీ, సెప్టిక్ ట్యాంక్‌ల శుద్ధి తదితర జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రక్షణ వస్తువులు లేకుండా పనులు చేపట్టొద్దని ఆయన సూచించారు. హెల్త్ అసిస్టెంట్ వినోద్, స్వచ్ఛ భారత్ మిషన్ కో‌– ఆర్డినేటర్లు మల్లేష్, మహేందర్, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల శుద్ధి కేంద్రం ఇన్‌చార్జి అనిల్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సమస్యలను పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

బోడుప్పల్: బోడుప్పల్‌లోని వక్ఫ్‌బోర్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలువురు బీజేపీ నేతలు శనివారం వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్‌పర్సన్ జగదాంబికా పాల్, సభ్యురాలు డీకే అరుణ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేల కుటుంబాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. బోడుప్పల్ బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్, బీజేపీ నేతలు దత్తాత్రేయ శాస్త్రి, మహేష్ దూబే ఉన్నారు.

రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మానానికి ఆహ్వానం

అల్వాల్: రెడ్డి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 6న నిర్వహించే ప్రజాప్రతినిధుల సన్మానోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ నాయకులు శనివారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. రెడ్డి జేఏసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న జేఏసీ నేతలు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కాలనీవాసులు

అల్వాల్: వెంకటాపురం డివిజన్ టెలికామ్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్లు, పార్కుటూల్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. సానకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విశ్వనాథ్, సందీప్, కొండల్‌రెడ్డి, రవి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

కాప్రా ప్రెస్‌క్లబ్ కమిటీ ఏకగ్రీవం



కాప్రా: గ్రేటర్ హైదరాబాద్ కాప్రా సర్కిల్ ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గత ఉమ్మడి క్లబ్ నుంచి విడిపోయి సీనియర్ జర్నలిస్టులు, ముఖ్య పత్రికల రిపోర్టర్లు నూతనంగా కమిటీగా ఏర్పడి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం చర్లపల్లిలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాగా నూతన కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఎండీ అక్బర్, ప్రధాన కార్యదర్శిగా వేముల శంకర్, కోశాధికారిగా నర్సింగ్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా సురేష్, శ్రీనివాస్‌యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మల్లేష్, సలహాదారులుగా జ్యోతిర్మయిచారి, సహదేవచారి, కడియాల రమేష్, సీర శ్రీనివాస్, విజయ్, శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, కేసీ మోహన్, అశోక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల రాష్ట్ర నాయకులు మోతె వెంకట్‌రెడ్డి, మెరుగు చంద్రమోహన్, భాస్కర్‌రెడ్డి, కాప్రా సర్కిల్ ప్రింట్ మీడియా ప్రతినిధులు గడ్డమీది బాలరాజ్‌గౌడ్, బాల్‌రెడ్డి, పవన్‌కుమార్, సాంబశివుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ నూతన కమిటీ


నూతన కమిటీ ప్రతినిధులు

ఉప్పల్: ఉప్పల్ సౌత్ స్వరూప్‌నగర్ సీనియర్ సిటిజన్ నూతన కమిటీ శనివారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా ఎం. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఎం. కృష్ణయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎం ఏ. రహీమ్, జాయింట్ సెక్రటరీగా కె. నర్సయ్య, విశ్వనాథరావు, కోశాధికారిగా ఎస్. సదానందంతో పాటు మరో 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు. సీనియర్ సిటిజన్ల హక్కుల కోసం తమ వంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. గోన పిలిప్స్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుల పంపిణీ..

మల్లాపూర్: నాచారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ సమావేశం శనివారం నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ జారీచేసిన ఐడీకార్డులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ దామోదర్‌రెడ్డి సీనియర్ సీటిజన్స్‌కు అందజేశారు. దాదాపు 40 కార్డులను పంపిణీ చేశారు. డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ డీపీఓ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్‌కోటేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి, సావిత్రి, అధ్యక్షులు ప్రేమ్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శ్రీశైలం, నాగేశ్వర్, యాదగిరి, నాగేశ్వర్‌రావు, యాదగిరి, సత్యనారాయణ, విజయ్‌కుమార్, పోచయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ

కాప్రా: కుషాయిగూడ శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 3 నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ ఈవో వీరేశం ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శరన్నవరాత్రోత్సవ సహిత శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, 13వ తేదీ వరకు కొనసాగుతాయని ప్రకటించారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం..

స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శనివారం సైనిక్‌పురిలోని ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానపత్రికను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నేతలు కాసం మహిపాల్‌రెడ్డి, మురళీ పంతులు, నేమూరి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఏకాదశి ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఏకాదశి తిథి తమిళులకు ప్రాధాన్యమైన పెరటాసి మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసీదళాలు, పూలతో మూలవిరాట్‌ను విశేషంగా అలంకరించి అర్చనాది పూజా కార్యక్రమాలు నిర్వహించామని ప్రధాన అర్చకులు ముదుంబై వేంకటరమణాచార్యులు తెలిపారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. సంధ్యా కార్తీక్ శిష్య బృందంచే నిర్వహించిన మూషిక వాహన, శ్యామలే, మీనాక్షి, తాండవ నృత్యకారి, జతుస్వరం, జయము జయము తదితర అంశాలలో కళాకారులు మానస, స్నిగ్ధ, హరిణి, అస్మిత, హృతిక, శృతి, చరిత, లాస్య తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

నియామకం


అశోక్‌రెడ్డి

ఉప్పల్: సీపీఎం ఉప్పల్– ఎ శాఖ మహాసభ కార్యదర్శిగా అశోక్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు ఉప్పల్‌లో జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. సీపీఎం పార్టీని ఉప్పల్ సర్కిల్‌లో బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తానన్నారు. నిరుపేదలకు అన్యాయం జరిగితే పేదల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, ఎస్. నాగరాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఉప్పల్: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ విజయపురి కాలనీ సాయిబాబానగర్ ప్రాంతానికి చెందిన నవీన్ (40) భార్యభర్తల మధ్య గొడవ కారణంగా భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లింది. దీంతో గత 4 రోజులుగా ఒక్కడే ఇంట్లో ఉంటున్నాడు. కాగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు ఉప్పల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తలుపులు పగులగొట్టి చూడగా.. ఇంట్లో నవీన్ మృతి చెంది ఉన్నాడు. మూడ్రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని, పోలీసులు భావిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల కృషి

30వేల సీడ్ బాల్స్ తయారీ


సీడ్‌బాల్స్‌తో విద్యార్థులు, క్లబ్ ప్రతినిధులు

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి సీడ్‌బాల్స్‌ను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో భాగస్వాములై మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన క్లబ్ ప్రతినిధులు 30 వేల సీడ్‌బాల్స్‌ను విద్యార్థులతో తయారు చేయించి శనివారం అందజేశారు. సీడ్ బాల్స్‌ను గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు–2న నగరం చుట్టు పక్కన అటవీప్రాంతంలో చల్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని క్లబ్ ప్రతినిధులు చార్టెడ్ ప్రెసిడెంట్ సముద్రాల కృష్ణమూర్తి, అధ్యక్షుడు ఎర్రం సదానందం, సెక్రటరీ ఎన్. శ్రీనివాస్, కోశాధికారి వై. శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

మల్లాపూర్: అన్నపూర్ణ కాలనీలోని డ్రైనేజీ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో సమస్యను పరిష్కరిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత అనిల్‌కుమార్ అన్నారు. శనివారం అన్నపూర్ణ కాలనీలో ఆయన పర్యటించి మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు బాలరాజ్‌గౌడ్, సురేష్‌గౌడ్, రాజ్‌కుమార్, మహేష్, అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భానుచందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్‌బాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: చర్లపల్లి సబ్‌స్టేషన్–2 పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ పృథ్వీరాజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫేస్–1 ఫీడర్ పరిధిలోని ఫేస్–2 ఏరియా సెక్టార్–2 ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు ఫేస్–2 ఫీడర్ పరిధిలోని ఫేస్–2 ఏరియాలోని సెక్టార్–3లో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం


మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి

కుషాయిగూడ: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జాతీయ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి. బాలభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్, వాహన ప్రమాదం, గృహహింస, చెక్‌బౌన్స్, లిటిగేషన్ కేసులను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 24 బెంచ్‌లను ఏర్పాటు చేసి న్యాయసాయం అందజేశారు. 427 విద్యుత్ బిల్లుల కేసులు, 29 సివిల్ కేసులు, 1,42,790 ఇతర అన్ని రకాల కేసులకు పరిష్కారం చూపారు. 20,643 ప్రీ లిటిగేషన్ కేసులకు పరిష్కారం చూపి రూ. 3.9 కోట్ల పరిహారం చెల్లించారు. సత్వర న్యాయం అందించాలన్నది లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్ పేర్కొన్నారు. లోక్ అధాలత్‌లను సంప్రదించి సత్వర న్యాయం పొందాలని ఆయన సూచించారు. జిల్లా 1వ అదనపు న్యాయమూర్తి ఆర్. రఘునాథ్‌రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్, కుషాయిగూడ ఏసీపీ మహేష్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మంపై స్పెషల్ డ్రైవ్

దేవుడి పాత ఫొటోలు, దెబ్బతిన్న చిత్రపటాల సేకరణ



మల్కాజిగిరి: హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి హిందువు కృషి చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం గగన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంట్లో దెబ్బతిని, పగిలిపోయిన దేవుడి చిత్రపటాలు, ఉపయోగించని పూజా పుస్తకాలను సేకరించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శ్రవణ్ మాట్లాడుతూ.. ఉపయోగించని పటాలు, పుస్తకాలను దేవాలయాల చెట్ల వద్ద , రోడ్ల మీద పారవేస్తూ అగౌరవపరచవద్దన్నారు. డివిజన్ ఫౌండేషన్ వారితో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రామాచార్యులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ ఆత్మహత్య కారకులను అరెస్ట్ చేయాలి

మల్లాపూర్: ఆటో ఫైనాన్సర్ల వేధింపులు తట్టుకోలేక ఆటోడ్రైవర్ పత్లవత్ వీరేష్‌నాయక్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆయన మృతికి కారణమైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య డిమాండ్ చేశారు. శనివారం పత్లవత్ వీరేష్‌నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. నెహ్రూనగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ.. ఆటో సరిగ్గా నడవక అప్పులపాలై కుటుంబాన్ని పోషించలేక, ఫైనాన్సర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడటం విషాదకరమన్నారు. ఆటో యూనియన్ నేతలు సత్తిరెడ్డి, రామాంజనేయులు తదితరులున్నారు.

ఉద్యమకారుల ఫోరం వార్షికోత్సవం

కాప్రా: తెలంగాణ ఉద్యమకారుల 6వ వార్షికోత్సవం శనివారం సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి కాప్రాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు తరలివెళ్లారు. ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరామ్ ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు. ఉద్యమకారులను గుర్తించడంతో పాటు వారికి చేసే సాయంపై చర్చించుకుని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం, ఉద్యమకారులకు వారధిగా ఉంటూ ఏడాదిలోగా హామీలు అమలయ్యేలా చూస్తామని చెప్పారు. చీమ శ్రీనివాస్‌రావు, నర్సింహారెడ్డి, దొమ్మటి కిరణ్ కుమార్‌రావు, గరిక సుధాకర్, దాచారం శ్రీనివాస్, ప్రవీణ్‌చారి పాల్గొన్నారు.

'ఇళ్లను కూల్చివేస్తే ఊరుకోం'

రామంతాపూర్: రామంతాపూర్ భగాయత్ మూసీ బఫర్‌జోన్ వాసులు శనివారం కేసీఆర్‌నగర్‌లో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, సీనియర్ బీజేపీ నేత గడ్డం సాయికిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రామంతాపూర్ పరిధిలోని మూసీ బఫర్‌జోన్‌లోని ఇళ్లను కూలిస్తే పెద్దఎత్తున ఆందోళన చేపట్టి అడ్డుకుంటామని, ఈ విషయంపై బీజేపీ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. స్థానిక నేతలు ఎలిటం నరసింహారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని ఎంజే కాలనీలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్, ప్రసాద్ చౌదరి, అడ్వకేట్ శ్రీనివాస్, డివిజన్ బీజేపీ మహిళా నాయకురాలు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నేత శివగౌడ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, నాగేంద్రచారి, శివ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ వాణినగర్‌లోని విజయ వినాయక ఆలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు అందజేశారు. శ్రీనివాస్‌రావు, వేముల వెంకటేష్, స్వరాజ్‌కుమార్, శ్రీనివాసులు, కృష్ణ, లవకుమార్, అశోక్, గోపాల్‌రెడ్డి, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.